సీరియల్

రాజుమోచూచే జనమేరాజు

ధానిమీద సర్కారులో బ్రహ్మాండమైన ఆందోళన జరిగింది. ఫలితంగా నిజాంప్రభుత్వం వారిని విడుదల చేయక తప్పిందికాదు.

గోవిందు ఆ కథనే నెమరు వేస్తున్నాడు.

తాను కళ్ళతో చూసిన వివరాన్నీ, తెలంగాణా ప్రజలకు అండగా నిలబడి పెద్ద ఆందోళన చేసిన ప్రజల్నీ పోల్చి చూస్తే సర్కారు ప్రజలకి వీడలంటే అభిమానంవుండాలో, లేదా వాళ్ళలో అర్థంకాలేదు రంగయ్యకు. మంచీ చెడ్డా అన్నిచోట్లా వున్నాయి. ఆ మాటే గోవిందుతో అన్నాడు.

"ఎక్కడా ఒక్కటే సమానా, బెకరేవాళ్ళుంటే గొర్రెకూడా కరుస్తుంది."

గోవిందు అంగీకరించాడు.

రంగయ్య పనిరోజులక్రికం రైలులో ప్రయాణం చేస్తున్నప్పుడు తన కంటబడిన ఒక సంగతిని వివరించేడు.

అతనెక్కిన రైలు భువనగిరి దాటింది. పెట్టెలంతా కిటకిటలాడిపోతూంది. ఓ పది పదహేనేళ్ళ ముస్లిం కుర్రాడు బండిలో కొచ్చేడు. వానిని చూస్తేనే పరమ అసహ్యంగా వున్నాడు. చోటు కోసం ఆటూ యిటూ మాసేడు, బల్లమీద చొక్కాలు తొడుక్కున్నవాళ్ళమధ్య ఒక రైతు చెవిలో పచ్చాబుచుట్టా, ఖుజాన కంబళితో కూర్చుని కనిపించేడు. ఆ ముస్లింకుర్రాడు అతనిదగ్గర వెళ్ళి మాటామంతీ లేకుండా చేయి పట్టుకు లాగేసేడు. వానిస్థానంలో తాను ఇరికేడు. అంతవరకూ రైతు సరిగ్గా కూర్చోడానికూడా చోటు ఇవ్వని ఆ ప్రయాణీకులు గద్దకొని, గొణుక్కుంటూ కొడుతున్నవాడికి చోటు యిచ్చేసేరు. వాడు అడుక్కుతినే వాడయితేనేం, నవాబూ, వాడూ ఒక సమానంవాళ్ళు. అందుచేత వానిది రాజవంశం.

నిజానికి ఆ రైతు తలచుకుంటే వాణ్ణి సున్నితంగా కిటికీలోంచి క్రిందికి జారవిడిచెయ్యగలడు. కాని, ఆ పని చెయ్యలేదు. గిడగిడలాడుతూ దండం పెట్టి, బెంచీలమధ్య అందరి కాళ్ళ క్రిందా కూర్చున్నాడు. గొణుక్కుంటూ కొడుతున్న ముస్లిం కుర్రవాడికి చోటు యివ్వవలసివచ్చిన దురవస్థకు బల్లమీద వారు తమ కాళ్ళబద్ద కూర్చున్న రైతు మీద కనికీర్చుకొనసాగేరు. అతన్ని తన్నేరు, తిట్టేరు, తగులుతున్నాడని మోకాళ్ళతో పొడిచేరు.

ఆ అమాయకుడు 'నీభాంచిన, కాలొస్తే తక్కాతా'నని పేరుపేర వరసన బ్రతిమాలాడుతూంటే నవ్వి ఎక్కసక్కం ఆడేరు. ఆ సమయంలో అక్కడే వున్న రంగయ్య అన్నీ చూస్తూ ఎంతో బాధపడ్డాడు. కాని, జానికిరఘున నిలబడి ఒక్క మాటకూడా ఆడలేకపోయాడు. అడ్డుపడాలనీ, రైతును బాధిస్తున్నవాళ్ళని గదమాయించాలనీ అతని కెంతో ఆవేశంవుంది. కాని ఏమీ చెయ్యలేకపోయేడు.

అయినా, ఆరోజున తాను అలా అనుకొన్న మాటల్నీ, అని వుండాల్సిందని తర్వాత బాధపడిన మాటల్నీ నిజంగా తానుఅన్నట్లుగానే చెప్పేడు. అతని మంచితనాన్ని గోవిందు అభినందించేడు.

తీరూపున రంగయ్య ధైర్యంగా గోవిందు భయ స్వభావాన్ని కేలు పెట్టి చూపించాడు.

"దొరలు ఏమంటారో, అనరో... కాని, ఏదో అంటారని మన భయం. ఆ భయాన్ని చూసేవాళ్ళు మనల్ని చొక్కాకూడా తొడుక్కోనివ్వడం లేదు. ఆ భయం పోవాలి. అప్పుడే మనం తలెత్తుకోగలం."

అడ్డెల్లూన్నట్లు గోవిందు ప్రశ్నార్థకంగా అతని ముఖంవంక చూసేడు.

అతనికేకాదు, ప్రజానీకానికంతకూ అదొక ప్రశ్నే. యుగయుగాలు కళ్ళు కుట్టేసేరు. జాలికను అంగుడికి తాపడం చేసేసేరు. ఇప్పుడు కళ్ళు తెరవమంటేనూ, మాట్లాడమంటేనూ సాధ్యమా? మాట్లాడేమని నెపం పెడితే? ఆ అక్షరాలు విప్పెయ్యాలి. కాగరికత స్వేచ్ఛ నివ్వాలి. అప్పుడయినా ఆ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అలవాటు పడేసరికి కొంతకాలం పడుతుంది.

"చొక్కా కావొంటినుంటే తక్కాతా'నని పేరుపేర వరసన బ్రతిమాలాడుతూంటే నవ్వి ఎక్కసక్కం ఆడేరు. ఆ సమయంలో అక్కడే వున్న రంగయ్య అన్నీ చూస్తూ ఎంతో బాధపడ్డాడు. కాని, జానికిరఘున నిలబడి ఒక్క మాటకూడా ఆడలేకపోయాడు. అడ్డుపడాలనీ, రైతును బాధిస్తున్నవాళ్ళని గదమాయించాలనీ అతని కెంతో ఆవేశంవుంది. కాని ఏమీ చెయ్యలేకపోయేడు.

అయినా, ఆరోజున తాను అలా అనుకొన్న మాటల్నీ, అని వుండాల్సిందని తర్వాత బాధపడిన మాటల్నీ నిజంగా తానుఅన్నట్లుగానే చెప్పేడు. అతని మంచితనాన్ని గోవిందు అభినందించేడు.

తీరూపున రంగయ్య ధైర్యంగా గోవిందు భయ స్వభావాన్ని కేలు పెట్టి చూపించాడు.

"దొరలు ఏమంటారో, అనరో... కాని, ఏదో అంటారని మన భయం. ఆ భయాన్ని చూసేవాళ్ళు మనల్ని చొక్కాకూడా తొడుక్కోనివ్వడం లేదు. ఆ భయం పోవాలి. అప్పుడే మనం తలెత్తుకోగలం."

అడ్డెల్లూన్నట్లు గోవిందు ప్రశ్నార్థకంగా అతని ముఖంవంక చూసేడు.

అతనికేకాదు, ప్రజానీకానికంతకూ అదొక ప్రశ్నే. యుగయుగాలు కళ్ళు కుట్టేసేరు. జాలికను అంగుడికి తాపడం చేసేసేరు. ఇప్పుడు కళ్ళు తెరవమంటేనూ, మాట్లాడమంటేనూ సాధ్యమా? మాట్లాడేమని నెపం పెడితే? ఆ అక్షరాలు విప్పెయ్యాలి. కాగరికత స్వేచ్ఛ నివ్వాలి. అప్పుడయినా ఆ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అలవాటు పడేసరికి కొంతకాలం పడుతుంది.

"చొక్కా కావొంటినుంటే తక్కాతా'నని పేరుపేర వరసన బ్రతిమాలాడుతూంటే నవ్వి ఎక్కసక్కం ఆడేరు. ఆ దొర మర్యాదగాని కమీ అవుతుందా?"

గోవిందు ఏమీ మాట్లాడలేదు.

రంగయ్య వచ్చేడని వింటూనే శివరామిరెడ్డి రమ్మన్నట్లు తల వినిపించేడు. గోవిందు పక్కకు తప్పుకొన్నాడు. రంగయ్య చాపడిలో అడుగుపెడుతూ రెండు చేతులూ జోడించి నమస్కారం అన్నాడు. రెడ్డి బుగ్గమీసాల నందు నుంచి చిరునవ్వు కనబడింది. ప్రతి నమస్కారంగా రెండుమార్లు తలడిపేయి నుదుటివేపు ఎత్తేసేడు.

రంగయ్య వస్తూనే తాను పిలవనంపి తేవచ్చేవన్న సంగతి విన్నవించేడు.

"తమరు ఎందుకో యాదిచేశారట్ట"

శివరామిరెడ్డి కూర్చోమనకుండానే పలకరించేడు. ఏదీ ప్రత్యేకమైన పని ఏమీ లేదనీ, ఓమారు పరిచయం చేసుకోవాలనిపించి తీసుకు రమ్మన్నాననీ చెప్పేడు.

"మా అల్లుడుగారు తరుచు నిన్ను గురించి చెపుతుంటారు. బాగా చదువుకుంటున్నావనీ, ఈ ఏడాదే బళాటు పెట్టపోతున్నావనీ చెప్పారు. సంతోషము. మీ తాతా తండ్రీ చాలా మంచి వాళ్లు"

ఆతని తెలివితేటల్ని గురించి తన అల్లుడు ఏ మేం చెప్పేడో. ఆతని కుటుంబం మంచిని గురించి తానేమేం యోచనలో శివరామిరెడ్డి చెప్పుకుపోతూంటే రంగయ్య వినయం కనబరుస్తూ నిలబడిపోయేడు. అంత మంచికుటుంబములో పుట్టిన తనకంటుద్ధిమంతుణ్ణి రెడ్డి మాట వరసకయినా కూర్చోమన లేదనీ, తనతో పాటు ఆయనకూడా నిలబడే వున్నాడనీ గమనించి రంగయ్య ఆలోచనలో పడ్డాడు.

శివరామిరెడ్డి ఇంకా చెప్పుకుపోతున్నాడు.

"వాళ్ళు తమజీవితాన్ని మన్నుకి అంకితం చేసేసేరు. అంతవాళ్ళు లేరనిపించుకొన్నారు."

శివరామిరెడ్డి తాటాకులు కదుతున్నాడో, నిజంగా పొగుడుతున్నాడో అర్థం కాలేదు. తన కుటుంబంవాళ్లు మన్ను పీనుక్కు బ్రతికిన సాధారణ కుటుంబమేనుకూడా యని రెడ్డి గుర్తు చేస్తున్నట్లుగనిపించింది. చదువుకొని బల్లకట్టబోతున్నా మాకంటె తక్కువవాడిలేయని జ్ఞానం చేయడమా దీని కర్థం? మెంగపేపు చూసేడు. అక్కడ అటువంటి భావమేం కనబడలేదు. కాని, ఆయన తన్ను కూర్చోమనేశాడా అనలేదు. రాజిరెడ్డి తమ పెద్ద కుటుంబాలలో కనబరిచే అహంకారాలూ, వ్యర్థ ప్రతిష్టలూ గురించి చెప్తూ తన మామగారి కథలు బోలెడు చెప్పేడు. తాను అగౌరవం చేయడానికి సాహసించలేని, గౌరవించడానికి ఇష్టంలేని వారికి శివరామిరెడ్డి 'దర్శనం' ఇచ్చే విధానాన్ని అతడే చెప్పేడు. అవన్నీ గుర్తుపచ్చేయి. అతడు చెప్పిన చాపిడి ఇతే అయి వుంటుంది. అక్కడున్న పరికరాల్ని చూసేక తానున్న చాపిడి అంటువంటి దర్బారులు నివ్వడంకోసమే ఎర్పడినదయి వుండాలని భావించేడు.

"నీకు అక్కడ కూర్చోటంటుకు ఏమీ వుండదు. పైగా ఆయన ఆటూ ఇటూ పచారుచేస్తూ, నీ మెడమీద పన్నా చూడకుండా మాట్లాడుతూ పోతూంటే, వ్యవహారంమీద వచ్చిన వాడిని నిలబ్బండబెడిస్తావు?"

సర్గా రాజిరెడ్డి కళ్లంతవట్లే వుంది. గోడని ఎదురుగా నిజాం నవాబు జాబిలీ హాలులో కొలువుతీర్చిన చిత్రం ఒకటి. పెద్ద సైజుది వుంటుంది. గోడల పొడుగునా స్టేట్‌లోని వివిధ జిల్లాలలోని అందమైన ప్రకృతి దృశ్యాల పెద్దసైజు ఫొటోలు అలంకరించబడి వున్నాయి. గదిలో వేలని మెత్తని తివాసీలు పరిచివున్నాయి. ఎక్కడా కుర్చీలుగాని, కర్రాలుగాని లేవు.

ఈ చావడిని గురించి వర్ణించి నప్పుడు తానో ప్రశ్న వేసేడు.

"ఆ వచ్చినవాడు పెంకెఘటం అయి, హోదాగలవాడైతే?"

వట్టి పెంకెఘటమే అయితేయాత్రం ఎక్కడ కూర్చుంటాడు? మొండితనానికి కూర్చుంటే సరిగా ఆయన కాళ్ళ వద్ద మోకరిలబడిపోవ్లే వుంది. శివరామిరెడ్డి ఆరడుగుల పైచిలర విగ్రహం. అంతమనిషి నిల్చొని మాట్లాడుతూంటే వచ్చినవాడు ఆయన ముఖంమీదన్నా కూర్చున్నాడా, మోకరిలబడి ఏదో ప్రార్థిస్తున్నట్లే వుంటుంది. మనల్ని అగౌరవం చేయడానికి ఆయనే ఇష్టపడనప్పుడు మనల్ని మనమే హీనపరచుకుంటామా?

ఆనాడు రాజిరెడ్డి మాటలు అతనికి అర్థంకాలేదు. కాని నేడు నిజమేననుకొన్నాడు. కూర్చుకోటంటుకు పరుపు వేసి కూర్చోబెట్టినా అతడుకూర్చోడు. ఎంత దొర అయితేమాత్రం కాళ్ళబద్ద కూర్చుంటాడా?

హోదాగలవాళ్ళకి దర్శనం ఇవ్వవలసివస్తే ప్రక్కనేవున్న అందమైన చిన్న పూలతోటలో తిప్పుతాడు. తాను నిల్చున్నచోటికి ఆ పూలతోటలో కొంతభాగం కనిపిస్తూనే వుంది.

అసలు వచ్చినవానితో కూర్చోడం ఇష్టంలేక అలా తిప్పుతున్నాడని తోచనిస్తాడా? అలా అయితే అందం ఏం వుంది?

తానూ వింటున్నాడు. మీ తాత తండ్రులు తమ జీవితాన్ని మన్నుకు అంకితంచేసేరని అభినందించడంలో తమ పూర్వస్థితిని గుర్తుచేస్తున్నట్లనిపించినా, ఆమాట లెంత పొందిగ్గా వున్నాయి? ఆ మాటల్లో, స్వరంలో, ముఖంలో ఎంత అభిమానాదరాలు ఒలుకుతున్నాయి?

రంగయ్య మనస్సులో శివరామిరెడ్డి సంభాషణ పొడూగునా గచ్చుద్వాళ్ళు సాగుతూనేవుంది. మధ్య మధ్య సమయోచితంగా రాజిరెడ్డికీ, శివరామిరెడ్డికీ తమ కుటుంబంమీద గల గౌరవభావానికి అభినందన వాక్యాలు తెలుపుతూనే వున్నాడు.

శివరామిరెడ్డి ప్రశ్నలుంటేసి, ఆ తడెక్కడ వకాలతు పెట్టబొయ్యేదీ, ఏమి చెయ్యబొయ్యేదీ తెలుసుకొని సంతోషం వెలిబుచ్చేడు

"నవాబుగిరీ అనుకో. చూడు సంగారెడ్డి? అన్ని జిల్లాల్లోనూ ఎస్టేట్లకి ఎస్టేట్లు సంపాదించేడు' పోనీయంటే ఇంగ్లీషు రాదు తెలుగు తిన్నగా రెండు నిమషాలు మాట్లాడలేడు. కాని మంచి కటీబుగా పేరు సంపాదించేడు ఆయన సంపాదన – ఏపాటి ఆస్తి వున్నా సాధ్యమా?"

సంగారెడ్డి మంచి పేరుగల వకీలు. రాజకీయాలలో కాంగ్రెసు స్టేట్ కాంగ్రెసు నాయకుల్లో ఒకడు. ధాన్యపు రవాణా నిబంధనల సతిక్రమించిన బ్లాక్ మార్కెటు కేసుల్లో వితేశం, ఆస్తిపరుల మరణశాసనం నిజాములు చెదిపోయినజాగీర్లు, ఇనాములు మొదలయిన వాటిని వారసులు కిప్పించటంటుకు పై రవీనడపడంలోనూ ఆయన సిద్ధహస్తుడు. హైకోర్టు జడ్జీలనుసహా ఆయన సంతృప్తి పరుస్తాడని ప్రతీతి. ఆయన కేసులన్నీ ఆస్తిగా వాటాల పద్ధతి మీదనే. అందుచేతనే స్టేట్‌లోని అన్నిజిల్లాలలో ఆయనకు బోలెడన్ని ఆస్తులు దఖలు పడ్డాయి. లక్షలు సంపాదించేడు.

సంగారెడ్డి సంపాదనాశక్తి మీద ఎంతో గట్టివాడురాయనే భావం రంగయ్యలోవున్నా ఆస్తిలో పాటీ పెట్టడంచేత అంగీకరించడానికి ఒప్పదల కలగలేదు. అలాగని శివరామిరెడ్డి మాటలను ప్రత్యాఖ్యానంచేసి వాదన పెట్టుకోగల ధైర్యమూలేదు. కనక వ్యవసాయం కిట్టుబాటు కాకపోవడానికి దేశంలోని ఆర్థిక పరిస్థితి కారణం అని చెప్పేడు. పెట్టిచాకిరీలు భూస్వాములు రైతుల తన్నడంవల్ల పూర్చుకుపోవడం వలన పనిచేసేవారికి రక్షణా, విశ్వాసమూ, తాహతూ ఆపదెకరాల భూమి చూపించి తేలకుండా పోతూందని చెప్పాలనివుంది. కాని పెద్ద రెడ్డి ముందర ఆ మాటలు చెప్పడానికి సాహసం కలగలేదు. కనక చిన్న చిన్న కమతాలూ, పేద యువకులూ పనిముట్లూ గురించి ఎత్తుకొన్నాడు. వాటినిగురించి ఎంతసేపు చెప్పినా తనకూ, సంగారెడ్డికీ ముడిపెట్టి ఇబ్బంది కలిగించడం ఎవరికీ సాధ్యం కాదు.

పెంట్టపెందట్లో ఏదోఒకటిచెప్పాలి గనక, పెద్దరెడ్డికి కోపం కలగకుండా, తనకు నష్టం కలగకుండా వుండేందుకని చిన్న కమతాలూ, పాత పనిముట్లూ సంగతిని ఎత్తుకున్నా క్రమంగా ఆవేశంలో పడిపోయాడు ఉదాహరణకు అమెరికాలో వ్యవసాయ పరిస్థితులను గురించి తాను చదివినవీ, విన్నవీ గుర్తు వచ్చేయి. అక్కడ పెద్ద పెద్ద బ్యాంకులూ, కంపెనీలూ లక్షలకొలది ఎకరాల కమతాలను నడిపిస్తున్నాయి ఏ పైరు వేసినా వేల ఎకరాల లెక్కలే. కనక వాటిని దున్నాలన్నా, పైర్లు కోయాలన్నా ఎంచెయ్యాలన్నా అనేకరకాల యంత్రాలనుపయోగిస్తున్నారు. అని ఎంతెంతో ఖర్చును ఆదాచేస్తున్నాయి.

చిట్టచివర మనదేశంలోకూడా వ్యవసాయంలో యంత్రాలను ప్రవేశపెడితే తప్ప లాభంలేదన్నాడు. యంత్రాలను తేవాలంటే, సెంటూ, కుంటా వ్యవసాయాన్ని కొనసాగించడం ఎల్లాగ?

శివరామిరెడ్డి నిశ్శబ్దంగా పచారు చేస్తూ శ్రద్ధగా ఆతడు చెప్పినవన్నీ విన్నాడు. ఆఖరున ఏదో ధ్యానసముద్రలోంచి మేలుకువున్నవాడిలాగ చూసేడు ఆ శ్చర్యం ప్రకటించేడు ఒక్క నిట్టూర్పుతో.

"ఈ రోజుల్లో పదుచువాళ్ళందరిదీ ఒకటేపద్ధతి. మా రఘు కూడా ఇతే .. సరిగ్గా ఇంతే..."

రఘునందనుడు శివరామిరెడ్డి రెండో కొడుకు. చదువుల్లోనూ, వ్యవహారవిషయాలలోనూ చాలా తెలివికలవాడని పేరు వుంది. కొద్దిరోజులు ప్రభుత్వోద్యోగం చేసి, మన స్వతంత్రానికి ఉద్యోగపద్ధతులకి సరిపడక రాజీనామా పెట్టేడు. స్వంతసేరీ పెట్టేడు. ఇంజన్లూ, ట్రాక్టర్లూ తెప్పించేడు ఆధునిక పద్ధతులపై వ్యవసాయం చేయిస్తాడంటున్నారు.

మంచి తెలివికలవాడుగా పేరున్న రఘునందనుడి అభిప్రాయాలతో తన అభిప్రాయాలు కలుస్తున్నాయన్నది విని రంగయ్య బ్రహ్మానందపడ్డాడు.

రఘునందనుడు తానైతే కొంచెం తేడాలో తనవయస్సువాడే. అయినా అతనితో రంగయ్యకు పరిచయంలేదు అయినా, తనను పెద్దగా అభినందించిన దొరను సంతోషపెట్టడానికై ఆయన కొడుకును పొగిడేడు.

"అటువంటి వారే దేశానికి ఆదర్శం చూపగలరు. వారికి ఆ అవకాశం, ఆసక్తీ వుండడం దేశం అదృష్టం..."

శివరామిరెడ్డి మీసాలు సవరించుకొంటూ విన్నాడు. అన్నీ విన్నాక, రంగయ్య ఆదర్శపద్ధతిని పొగిడిన కార్యవిధానాన్ని అమలుజరపడానికి సంసిద్ధత ప్రకటించేడు.

దొరకొడుకు పెద్ద ఎత్తున వ్యవసాయం సాగించేవిధాన్లతోవున్నాడు. ట్రాక్టరులూ, మోటార్లూ,నీటిపంపులూ తెప్పించేడు. చెరువు చెరువుగా చిల్లరగా రైతుల చేతుల్లోవున్న భూముల్ని రెండేళ్ళుగా నెమ్మది నెమ్మదిగా చేతిలోకి తెచ్చుకొంటున్నాడు. ఆ మహాయజ్ఞంలో బోళ్ళ పొలంకూడా స్వాహా కావలసిన అవసరం వొచ్చింది.

శివరామిరెడ్డి మాటలతో రంగయ్య సెత్తిన పిడుగుబడ్డట్టయింది. గూటికి చెత్తెడుచూసి సాగదీసి కొట్టినట్లయి బిత్తరపోయేడు.

౭

బోళ్లపొలమూ, ఆ చుట్టుప్రక్కల నున్న భూములూతన్నీ రెడ్డివే. ఎప్పుడో ఏభయి ఆరయ్యేళ్లక్రితం రంగయ్య తాత వూళ్ళోకి వెళ్ళొన్నీ పజేళ్ళ కొడుకునీ వెంటబెట్టుకొని వచ్చేడు. చాల బిడవాడు. శివరామిరెడ్డి తండ్రి ఊరుపక్కన గట్టు వెనక్కాలవున్న

ఎ. వి. యమ్ వారి నాగులచవితిలో జమున

పనిదొరికే కాలప్రకారాల్ని గురించి ఆచారి కొక నిశ్చితాభిప్రాయం లేదు. గమ్యస్థానం అపలేలేదు. ఎక్కడో ఒక చోట దొరుకుతుందనే ఊహ ఉన్నది. దొరికినచోట చేసి నాలుగుడబ్బులు సంపాదించుకోవచ్చు నన్న భావం ఉన్నది...అలాగే ఆలోచిస్తూ నడుస్తున్నాడు ఆచారి.

మూలమూలపుల్లో, రోడ్డుకు కొద్ది దూరంలో ఉన్న ఇజ్జాతులజాటి పాకి సత్రందగ్గరకు రాగానే, అతనిదృష్టి సత్రం సమీపంలో ఉన్న జనసమూహంపై పడింది. అగ్రశిథిలావస్థలోఉన్న ఆ సత్రంలో బాటసారులుకూడా తరచుగా ఉండరు. అలాంటిది అక్కడ మనుష్యులు గుంపుగా ఎందుకుచేరారో అర్థంకాక అక్కడికెళ్ళాడు ఆచారి ..

గుంపులోంచి నడుస్తూ, వాళ్ళ మాటలు వింటూ, సత్రం పంచలో కెళ్ళి చూశాడు అక్కడ ఈశ్వరమూలు ఒక స్త్రీ కంకాళం పడివున్నది ఆచారి చుట్టూ కలయచూశాడు ఉండుండి రక్తం వాసనతో కలిసిన ఒకరకమైన కంపు కొట్టున్నది ముళ్ళ ఒకసారి ఆ కళేబరంవైపు బరిశీలనగా చూశాడు. దానిపైన ఒక పాతగుడ్డ కప్పబడి ఉన్నది. కాళ్ళు, ముఖం, పైకి కనబడుతూ ఉన్నై. కృశించడం వలన దవడ ఎముకలు నుండుకు పొడుకొచ్చినట్లున్నాయి...ఏదో అవ్యక్తమైన విషాదం, విచారం, ఆ ముఖాన ముద్రించబడినట్లున్నది. నల్లగా ఉన్న ఆ ముఖాన, అరమూత పడివున్న కళ్ళ జాలిగొలిపేటట్లు ఉన్నాయి ! అలా చూస్తూంటే ఆచారికి ఊపిరాడనట్లనిపించింది గాలివీచటం లేదన్నట్లుగా అతని ప్రాణం వుక్కిరిబిక్కిరయింది. వాతావరణంలో ఏదో బరువుగా, భీతిగొల్పేట్టుగా మార్పు విర్పడినట్లున్నది!

అలా చూస్తూ నిల్చున్న ఆచారి దృష్టి ఆ మృతవ్యక్తి ముఖం మీదే ఉన్నది. కాని అతని మనస్సు ముందుకు సాగింది పరుగు పరుగు విన్నమాటల్ని గురించి ఆలోచిస్తున్నాడు ఆచారి...

ఎవరో 'మట్టి మనిషి', 'అడ్డుకుతిరిగేది', 'పాడు—' సత్రంలో ప్రసవించి చనిపోయింది...పిండం ఆ సమీపాన ఎవరికీ ఎక్కడా కన్పించలేదు... రాత్రి ఎప్పుడో తక్కుణ లాక్కొనిపోయి ఉంటారు... ఎ కారణాలనో తక్కులింగా ఆమెను ముట్టలేదు... ఇంకా స్తనేపువుంటే ఆమెకూడపీక్కుతినేశేవి! ప్రసవించిన తరువాత ఆమె, చాలసేపటివరకు ఊపిరితో ఉండి యుంటుంది ఎలాగైతేనేం 'దానికి' చావుమూడింది... వచ్చింది-అక్కడున్న వాళ్ళు తమ తమ అభిప్రాయానుసారం సంగతి సందర్భాలను గురించి చెపూ వ్యాఖ్యానిస్తున్నారు.

"పాపం !" రెండక్షరాల లో అమాయ్యమైన తమ సానుభూతిని వెల్లడించారు కొందరు మహానుభావులు.

"ఎలా బ్రాణిస్తుంటే అలా బతుకుతుంది..." తలరాత ఎవరు తప్పిస్తాడు. క్లుప్తీకరించారు తత్వజ్ఞులు కొందరు.

"తమ దూరటానికి కంతలేదు. మెళ్ళో ఒక డోలు...ముష్టి ముండలు కడుపు దేయించుకోవటం ఎందుకో !" కోరికలు తీర్చుకొనే ప్రకృతి సిద్ధమైన హక్కు తన వర్గానికి తప్ప మరెవరికీ లేదనే భావంతో అసభ్యంగా మాట్లాడాడొక నవయువకుడు.

తమ యింటి కెదురుగానే ఉన్న సత్రంలోనే వచ్చిపడివున్నందుకు ఒక శెట్టిగారు ఆ మృత వ్యక్తిని ఆమె ఎడు తరాలవారిని తిట్లతో గౌరవిస్తున్నాడు.

వీళ్ళందరి మాటలు ఆచారి చెవుల్లో గింగురు మంటున్నై...ఆచారి ఆలోచిస్తున్నాడు...

అక్కడున్నవాళ్లు ఒక్కొక్కరు ఒక్కొక్కవిధంగా మాట్లాడుతున్నారు. సానుభూతి చూపేవాళ్ళకన్నా తిట్టిపోసేవాళ్ళ సంఖ్య ఎక్కువగా వున్నది. కొన్ని గంటల క్రితం దుర్భర పరిస్థితుల్లో ప్రాణాలు వదలిన ఆ మనిషిని గురించి తోటి మానవులు అనుకొనే మాటలు వింటున్నాడు ఆచారి. వింటూనే ఆలోచిస్తున్నాడు.

అలా ఆలోచిస్తూనే ఆచారి అక్కడ్నుండి కదలి, ఆ సమీపంలోవున్న గానుగ చెట్టుక్రింద నిల్చున్నాడు అతని కళ్ళకు ఆ దృశ్యం ఇంకా కన్పిస్తూనే ఉన్నది. చెదురుగా పడివున్న తలవెంట్రుకల జుత్తు విశారంగా నల్లగా కన్పిస్తున్న ఆ ముఖం అతనికి కన్పిస్తూనే ఉన్నది

బలహీనంగా చిక్కిపోయివున్న దేహం. ఆకలితో అలమటిస్తూ తన స్థూలకాయంతో, ఆమె అంతరాత్మం ఎన్నిగడపలదగ్గర యాచించిందో! పలికే ఓపికకూడ లేక ఎంతమంది ముందు బేయిజాపి తన అశక్త నెల్ల డించిందో! శెట్టిగారిలాంటి మహనీయ భావులు ఎందరు మొండిచేయి చూపి దండించి చీవాట్లుపెట్టి పొగవంతోలో! ఈనాటి కామెశస్టాలన్నీ తప్పిపోయాక ఒకదరి చేరింది

ఆమెకూడ ఒక మానవమాత్రురాలై నప్పటికీ, నిరాశ్రయంతో దరిద్రతీవ్రతం గడుపుతూ, బండలాంటి కాళ్ళతో బ్రతుకు బ్రతకటానికి ఆమె ఏం తప్పు చేసిందో ఎవరు చెపాలి? ఈతప్పుకి పనికిమాలిన క్షుద్ర కీటకంలా బ్రతుకుతున్న ఆ నవజాగరకురాలు ప్రకృతిసహజమైన ఆమె కోరికల్ని అణచివేస్తున్నాడు! ఇది ఎటువంటి మానవత్వం!

ఆచారి ఆలోచిస్తూనే ఉన్నాడు...

మానవజన్మ ఎత్తి, బ్రతుకున్నంతకాలం తోటి మానవుల సహాయసహకారాలు సానుభూతికాని పొందలేక, ఆమె జీవితం ఎలా గడిపిందో! అటువంటి వాళ్ళకు ఒక పిడికెడు మాటలతో ఎంగిలి మెతుకులుకాని విదల్చని మహానుభావులంతా ఈనాడు కుమ్మక్కై వేదాంతం వెళ్ళబోస్తున్నారు!

ఈ అర్థంలేని ఆక్షేపణలు, ఈ పనికిమాలిన సానుభూతి ప్రదర్శనలు ఎందుకో! ఏమిటో! ఆచారికి అర్థం కాలేదు...

తగిన రక్షణలేక, ఎవరూ తోడులేక, బలహీనమైన నిస్సహాయురాలు ప్రసవ వేదనతో ఆమె ఎంత బాధపడిందో! ఎంత బాధపడిందో!

దుఃఖితులకు, పీడితులకు తగిన రక్షణలేక ఈ దేశంలో దరిద్రులకు, దౌర్భాగ్యులకు తగిన స్థానాలు లేని ఈ ప్రపంచంలో – తోటి మానవుణ్ణి పీడించి, పీల్చి, పిప్పిచేసే ఈ ప్రపంచమా నీ మానవుల మధ్య – లేదు క్షణం నీ కన్ను అసహ్యాన్ని వేషాలతో చీదరపుకొని ఈ నాగరికుల మధ్య – బ్రతకటానికే యిష్టం లేనట్టు ఆ పసికందు తుక్కుల పాలైంది !

ఈ విధంగా దేశంలో ఎంతమంది దిక్కు దివాణం లేని వాళ్ళు, దుఃఖితులు పీడితులు దరిద్రాదిదుర్భాగ్యులు నిస్సహాయులుగా, అరక్షణీయులుగా బ్రతుకుతున్నారో !

ఆచారి ఆలోచిస్తున్నాడు. తాను అతని ఆలోచనలకు సమాధానం ఎవరు చెప్పగలరు ?

ఆచారి ఆలోచిస్తూనే వున్నాడు.. ఎంత ఆలోచించినా అతనికొక మార్గం లభించలేదు. . ఆలోచిస్తున్న కొద్దీ ఉద్వేగం హెచ్చిపోతున్న దశలో, ఇలా ప్రపంచంలో ఎందుకు జరుగుతుందో, ఎంతకాలం జరుగుతుందో అర్థంకాలేదు .

ఎప్పుడు, ఏనాడు ఈ దాడుల బాధితి పరిసమాప్త మవుతుందో ఎవరు చెప్తారు?

ఎవరూ చెప్పరు . . చెప్పలేరు..! ఏదీ అర్థంకాలేదు. కాని . ఆచారి మస్తిష్కం ఆలోచనలతో ఉడికిపోతూనే ఉన్నది

ప్రస్తుత సంఘటనను గురించి ఆలోచిస్తున్న కొద్దీ, చెదురుగా, పడులాగా పడివున్న పెంట్రుకల జుత్తు అతను చూడిన అనల్పజీవి ముఖం అతని కళ్ళముందు కన్పిస్తూనే ఉన్నది

అతని హృదయంలో సానుభూతి ప్రవహించింది. అతని మనసు బాధతో క్షోభించింది...ఒక్క సారిగ అతని శరీరం ఉద్వేగంతో కంపించింది.

ఉద్వేగాన్ని ఆపుకొంటూ ఆచారి వెనక్కు తిరిగాడు. అక్కడ్నుండి బయలుదేరి చిన్న బజారులో అడుగు పెట్టగానే అతని కెదురుగా కొత్తగా కట్టిన "మెటర్నిటీ హాస్పిటల్" కన్పిస్తూ కన్పించింది మెటర్నిటీ హాస్పిటల్ తెల్లటి గోడల్ని చూడగానే మళ్ళీ ఒకసారి అతని మస్తిష్కం కకావికలాడింది పెల్లుబికి వస్తున్న తన తాపాన్ని అపుకుంటూ, తలవంచుకొని చకచకా నడక సాగించాడు ఆచారి...